# కరువు రాగం

సోదుం రమణ

తుపాన్. నాలుగేళ్ల తరువాత ఆకాశం అంతా చీకటిని కప్పుకుంది. ఉరుములతో పాటు మెరుపులు చీకటిని చీల్చుకొస్తున్నాయి. ఇప్పటికే వాన ఇక వద్దన్నంతగా కుండపోతగా కురిసింది.

ఆ స్థితిలో వాతావరణం రమేష్‌లో కసిని, కోపాన్ని,వేదనను రగిల్చింది.

నాలుగేళ్ళ నుంచి ఇటువంటి వాతావరణం కోసం తపించని రోజులేదు కదా....మబ్బులు పట్టిన ఆకాశాన్ని చూడాలని మెడలు విరిగి పోయేంత వరకు,కళ్ళు కాయలు కాసేంత వరకు చూసిన రోజులు ...చివరకు నిరాశను మిగిల్చిన ఆ రోజులు అతనిలో తీవ్రమైన కోపాన్ని నింపాయి .

ఈ ఉరుములు... మెరుపులు...మేఘాలు... ఇన్నాళ్ళ నుంచి యాడ నిద్రపోతాన్నాయో. ఇప్పుడు పడే వానేదో అప్పుడే పడింటే ఈ ఇబ్బందులుండేవి కాదుకదా అని దుఃఖం నిండిన మనసుతో అనుకున్నాడు.

రమేష్ కల్లోలిత ఆలోచనలకు కేంద్ర బిందువు రెండు రోజుల కిందట జరిగిన సంఘటనే.

వర్షం మొదలవడంతో అతను అక్కడ నుంచి మళ్ళీ ఇంట్లోకి వచ్చినాడు. ఆలోచనల నుంచి నిద్రలోకి జారుకుందామనుకున్న అతని ప్రయత్నం ఫలించలేదు. ఆకాశం ఎడతెరిపి లేకుండా వర్షిస్తున్నట్లుగా, అతని మనసు ఆలోచనలను కురిపిస్తోంది.

రెండు రోజుల కిందటి సంఘటన పెద్దగాయమై, బాధై సలపరిస్తోంది.


అంత అప్పు ఈ కరువు కాలంలో కట్టాలంటే యాడబ్బా. ఎడారిలో నీళ్ళైనా పుట్టించవచ్చేమో కాని కరువులో యాభైవేల రూపాయలు పుట్టించడం జన్మలో అయ్యే పని కాదనుకున్నాడు. అయినా అప్పు కట్టక తప్పదు కదా. ఏం చేయాలో అతనికి తోచడం లేదు. తీసుకున్న అప్పులకు వడ్డీలు కట్టేందుకే నాలుగేళ్ళ నుంచి దిక్కులేకపాయ. అట్లాంటిది మళ్ళీ ఏ మొహం పెట్టుకుని కొత్తగా అప్పు అడగాలనే ప్రశ్నలు ఉదయించాయి. కనుచూపు మేరలో తన సమస్యకు పరిష్కార మార్గం కానరాక చివరకు 'భగవంతుడా నీవే నన్ను ఈ కష్టాల నుంచి గట్టెక్కించాలంటూ' రెండు చేతులను గాలిలోకి ఊపుతూ నమస్కారం చేశాడు కనిపించని దేవుళ్ళకు..

అట్లని అతను భారమంతా దేవుడిపైన వేసి ఊరుకోలేదు. అప్పు ఎవరి దగ్గర అడగాలనే విషయాన్ని ఆలోచిస్తున్నాడు. ఆలోచిస్తున్న కొద్దీ తనింత వరకు ఎవరెవరి దగ్గర అప్పుచేసింది గుర్తు తెచ్చుకుంటున్నాడు.

చెంగారెడ్డి, సుబ్బరాయుడు, శిలార్, రఘు.., ఈ నాలుగేళ్ళ నుంచి అంతోయింతో వీళ్ళందరి దగ్గర అప్పు తెచ్చుకున్నాననే 'ఆలోచన' తిరిగి లెక్క అడగడానికి అడ్డుకట్ట వేస్తోంది. అడగందే అమ్మ అయినా పెట్టదని, అన్ని నువ్వే ఊహించుకుంటే ఇప్పుడు అప్పు ఎట్లా తీరుస్తావని అంతరాత్మ హితబోధ చేస్తోంది.

ఇప్పుడతని జీవితాశయం 'పాతఅప్పుతీర్చడమే'. దానికి ఏం చేయాలన్నదే అతని ముందున్న పెద్ద ప్రశ్న.

లెక్క...లెక్క.. ఎవరిస్తారు, ఎవర్ని అడగాల.. ఎడతెరిపి లేని ఆలోచనలు.





## శరీరమే ఆయుధం కాదు

ఐశ్వర్యారాయ్, ప్రియాంకాచోప్రాల మాదిరి సెలినా జైట్లీ కూడా దక్షిణాదిన ఆరంగేట్రం చేస్తోంది. మోహన్‌బాబు తన కొడుకుతో తీస్తున్న కొత్త సినిమాలో ఆమె నాయిక. అందచందాల గురించి సెలినాకు కొన్ని అభిప్రాయాలున్నాయి. ఆ పిల్ల దృష్టిలో శరీరం ఆయుధం కాదు. ఆడదానికి శరీరం ఒక అదనపు ప్రయోజనం మాత్రమేనని అంటుంది. బ్యూటీకన్నా ఇక్కడ బ్రెయిన్ ముఖ్యమంటుంది. ఇప్పుడొస్తున్న కొత్త తారల్లో చాలామంది శరీరలావణ్యం అద్భుతంగా వుంటోందని ప్రశంసిస్తోంది. దానికితోడు డిజైనర్ వేర్‌లు వచ్చి అతివల అందచందాలకు కొత్త సొగసులద్దుతున్నాయని చెబుతోంది. ఎవరి శరీరానికి ఏది నప్పుతుందన్నది చెప్పడం ఇప్పుడు చాలా తేలికయిందని అంటుంది. "ప్రతివారి శరీరంలోనూ ఏదో ఒక ప్రత్యేకత వుంటుంది. అయితే ఆ ప్రత్యేకతను ప్రపంచానికి తెలియచెప్పే దుస్తులను ఎంపికచేసుకోవడంలోనే వుంది అసల కిటుకు" అంటూ ధర్మసూక్ష్మం చెబుతోంది.

వెతుకుతున్న తీగ కాలికి తగిలినట్టుగా లెక్క ఎవర్నడగాల అని ఆలోచిస్తోంటే ప్రొద్దుటూరులో ఉండే భాస్కర్ గుర్తొచ్చినాడు. భాస్కర్... ఈ పేరు సగం సమస్యకు పరిష్కారం ఇస్తున్నట్టుగా అనిపించింది. భాస్కర్ కాదనడని బలమైన నమ్మకం ఏర్పడింది. అంత బలంగా నమ్మకం ఏర్పడటానికి గల కారణం వేరే ఉంది. ఐదు సంవత్సరాల కిందటి జ్ఞాపకాలు బోరులోనించి నీళ్ళు ఎగజిమ్ముకుని వచ్చినట్లుగా మనసు పొరల్లోంచి తన్నుకొచ్చాయి. ఈ నాలుగేళ్ళ కరువు కాలానికి ఆ సంవత్సరమే నాంది. గొడ్లకు మేతకూడా కరువై కటికోళ్ళకు అమ్మిన సంవత్సరం కూడా అదే. ఒక రోజు సాయంత్రం భాస్కర్ ఇంటికాడికి వచ్చి తనతో ఏదో మాట్లాడటానికి నసిగాడు. భాస్కర్ పరిస్థితిని అర్థం చేసుకుని విషయం ఏమిటని ప్రశ్నించాడు రమేష్. భాస్కర్‌కు మాట్లాడటానికి నోరు పెగల్లేదు. గతంలో భాస్కర్ ఎన్నడూ ఇట్లా ప్రవర్తించినవాడు కాకపోవడంతో రమేష్ సైతం ఆందోళన చెందినాడు.

పదేపదే ఏం జరిగిందని అడగగా ఏ అర్థగంటకో వచ్చిన విషయాన్ని చెప్పడానికి నానా తంటాలు పడ్డాడు.దానికి కారణం భాస్కర్ తన దగ్గర లెక్క తీసుకోవడం కొత్త కాదు కాబట్టి. అయినా పదేపదే అడగడానికి తానే ఇబ్బందిగా భావించాడు.

"అన్నా! ప్రతిసారి నిన్ను లెక్క అడగాలంటే ఎట్లనో ఉంది. ఈ కరువు కాలంలో నీ దగ్గర మాత్రం ఎట్టొచ్చాది. అయినా నువ్వనుకుంటే యాన్నో ఒకసాట పుట్టించగలవని ..." చెప్పుకు పోతున్నాడు భాస్కర్. చివరకు తాను ప్రొద్దుటూరులో కాపురం పెడ్దామనుకుంటున్నానని,పదివేల రూపాయలు అవసరముందని చెప్పాడు.

రమేష్ ఆలోచనల్లో పడ్డాడు. తన దగర ఉండి కాదన్న రోజు లేదు. ఆ ధైర్యంతోనే భాస్కర్ అడగడం కూడా. "ఎప్పట్లోగా" అన్నాడు ఎక్కడో ఒకచోట తావచ్చన్న ధైర్యంతో.

"వారంలోపు ..." ఏకవాక్య సమాధానం చెప్పాడు.

తన పరపతిని ఉపయోగించి పదివేలు ఇవ్వడం, ఏడాది తిరిగేలోపు వడ్డీతో సహా తీసుకున్న సొమ్మును తిరిగి రమేష్ చేతిలో పెడ్తూ "ఈరోజు నేను అంతో ఇంతో బాగుండానంటే నువ్విచ్చిన లెక్కే కారణం. నువ్వు చేసినమేలును ఎప్పటికీ మరిసిపోను" అని కళ్ళ నీళ్ళ పర్యంతమయ్యాడు భాస్కర్.

అప్పుడు భాస్కర్ అన్న మాటలే ఇప్పుడు రమేష్‌కు ధైర్యాన్ని, అతను డబ్బు ఇస్తాడనే బలమైన నమ్మకాన్ని కలిగించడానికి కారణం. భాస్కర్‌ను అడిగితే కాదనడు. చేసిన మంచిని మరిచి పోయేంత అవకాశవాది కాదని అనుకోగానే మనసు తేలికైంది. కొండంత బరువును నెత్తిమీద నుంచి దించుకున్నంత హాయిగా, నిర్మలంగాను ఉంది మనసుకు.

అప్పు ఇచ్చే స్థాయి భాస్కర్‌కు ఉందని తెల్సు తనకు. మనిషి ఉన్నత స్థితికి గాని, పతనం చెందడానికి గాని ఎన్నో సంవత్సరాలు అవసరం లేదేమోనని తన జీవితాన్ని, భాస్కర్ జీవితాన్ని పోల్చుకొని అనుకున్నాడు.

భాస్కర్ ప్రొద్దుటూరులో చేరిన రోజులు గుర్తుకు తెచ్చుకున్నాడు. గొడ్లకు మేపులేక వాటిని కటికోళ్ళకు అమ్మి ఊరిడ్సిన రోజులు తలచుకున్నాడు. అతను ఊరిడ్సి ఐదేళ్ళయింది. ఈ ఐదేండ్లలో భాస్కర్ ఎంతోఉన్నత స్థితికి చేరాడనేందుకు నిదర్శనం అతను స్థాపించిన హోటళ్ళు, పెరిగిన బ్యాంక్ బ్యాలెన్స్, పట్టణంలో విస్తరించిన ఆస్తులే .

కాని ఈ ఐదేళ్ళలో కరువు పుణ్యమా అని తనకు తరిగిన ఆస్తులు,పెరిగిన అప్పులు...చెప్పుకుంటూ పోతే ఒక పెద్ద పట్టికే తయారవుతుందనుకున్నాడు. ఏది ఏమైనా తనకిప్పుడు లెక్క ఇచ్చేవారు కావాల. అందుకు తగినవాడు భాస్కర్ మాత్రమేనని ధృడంగా నిర్ణయించుకున్నాడు. తెల్లవారి భాస్కర్‌ను కలసేందుకు నిర్ణయించుకున్నాడు. ఏ అర్ధరాత్రి దాటిం తర్వాతో నిద్రలోకి జారుకున్నాడు.

ఉదయాన్నే ఎనిమిది గంటలకు ప్రొద్దుటూరుకు పోయేందుకు బస్సు కోసం పాటిమీదికి చేరుకున్నాడు. భాస్కర్‌కు ఎంత సాయం చేసినా లెక్కతో కూడిన వ్యవహారం అయినందువల్ల, అందులోను పెద్ద మొత్తం కావడంతో ఇస్తాడో ఇయ్యడోననే గిలి లేకపోలేదు. భయం, సందేహం, ఆశలతో కూడిన మనసుతో బస్సులో ప్రొద్దుటూరుకి కదిలాడు రమేష్.

బస్సుదిగి నేరుగా భాస్కర్ హోటల్ దగ్గరకు పోయినాడు. భాస్కర్‌కు రమేష్‌ను చూడగానే అమితాశ్చర్యం, ఆనందం కల్గాయి ఏకకాలంలో.

"ఇంటికాడికి రాన్నా అని ఎప్పట్నించో పిలుచ్చాంటే ఇప్పటికైనా అబ్బింది.అంతే సాలన్నా. ఇంట్లో అమ్మ్మా,వదినా.. ఊర్లో అంతా ఎట్టుండారన్నా" అని కుశల ప్రశ్నలు వేసినాడు.

"మేమంతా బాగుండాం. నువ్వెట్టుండావ్. అమ్మి ఎట్టుండాది" అని ప్రతిగా కుశల ప్రశ్నలు వేసినాడు. నిజానికి మర్యాదకు మాట్లాడుతన్నాడే కాని బాగోగులు గూర్చి అడిగే స్థితిలో రమేష్ లేడు.

"నాకేం" అన్నాడు భుజాలెగరేస్తూ.

'లోపలికిపాన్నా' అని హోటల్‌లో ప్రత్యేక గదిలోకి తీసుకుని పోయినాడు.

సర్వర్‌ను పిలిచి కాఫీ ఆర్డర్ ఇచ్చాడు . ఇద్దరూ మాటల్లోకి దిగారు.

"చాలా రోజులకు వచ్చినావ్. ఊరి సంగతులు సెప్పన్నా" అన్నాడు భాస్కర్."పల్లెల్లో సంగతులు ఏముంటాయ్. సంగతులు గూర్చి సెప్పాల్సి వస్తే నాలుగేళ్ళ నుంచి 'శని' పట్టుకున్నట్లుగా మనల్ను పట్టుకున్న కరువు గూర్చి సెప్పాల. రైతులను ఊరిడిపించిన, దివాళ తీయించి అవమానాలను మిగిల్చి ఆత్మహత్యలకు కారణమైన కరువు గూర్చి సెప్పాల..." ఆవేశంగా ఉపన్యాస ధోరణిలో చెప్పుకు పోతున్నాడు.

"అన్నీ బాగుంటే తల్లిలాంటి ఊర్ను ఇడ్సడానికి ఎవరు మాత్రం యిట్టపడుతారు. అంతెందుకు కరువు ఏటుకు నేను కూడా ఊరిడ్సినోన్నే కదా. కరువు వల్ల నేను పడిన అగసాట్లు నీకు పత్యేకంగా సెప్పనవసరం లేదు" భాస్కర్ కలుగుజేసుకుని అన్నాడు.

"నువ్వు ఊరిడ్సిన తర్వాత కాలం మరింత బెట్టగా మారింది. యిత్తనం వేయడమే దప్పకాయలు కండ్ల జూసిందేలేదు. బొంది కట్టెతో సరిపెట్టు కోవాల్సి వచ్చాండె. ఇంగో సంవత్సరం యిత్తనం వేయడానికి కూడా వాన కరువే. మొత్తం

మీద సేన్లపైన పెట్టుబడిగా పెడ్తున్న లెక్కగాని, కష్టంగాని బూడిదలో పోసిన పన్నీరు మాదిరాయె.సేన్లన్నా,సేద్యం అన్నా రైతులకు విరక్తి పుడ్తాంది.తప్పదు కాబట్టి వ్యవసాయాన్నే నమ్ముకుని కరువులతో ఏగుతాండారు'' అని ఆవేదన చెందాడు.

కాఫీ తాగుతూ లోతుగా చర్చల్లోకి దిగారు.

''ఏ ఊరన్నా తీసుకో. ఆవూర్లో ఏ రైతునన్నా కదిలించూ... సేద్యం చేసి కూడబెట్టింది ఏమని. అప్పులతో పెద్ద లిస్టే ఇస్తారు. ఇప్పటికీ నేను ఊర్లో ఉండింటే... ఒక్కోసారి ఆలోచన చేయడానికి కూడా భయమేచ్చాది.''

''కడుపు చించుకుంటే కాళ్ళమీద పడ్తాదని కరువును తల్చుకుంటే మనసంతా పాడైతాది. అదును పదును వానపడటం ఈసారే. ఈ సారన్నా మనల్ను దేవుడు గట్టెక్కిచ్చాడో లేదో...'' నిర్వేదంగా మాట్లాడాడు.

''అయితే మనోళ్ళంతా యిత్తనానికి సిద్ధమై తాంటారే''

అవును అన్నట్లు రమేష్ తలూపాడు.

''నువ్వెన్ని ఎకరాలు ఏచ్చాండావ్, ఏ పైరు ఏచ్చాండావ్'' ఆరా తీశాడు.

''నాలుగేళ్ళ నుంచి యాన్నేకానీ పంటే లేకపోవడంతో కాయలు పిరమైనాయి.యాన్నో బావుల కింద యేసినోళ్ళ దగ్గర తప్ప యిత్తనం కాయలు దొరకడమే గగనమైంది. అదీ కాయలు బంగారం మాదిరైనాయి. ఈ పరిస్థితిలో నాలాంటోళ్ళు యిత్తనం వేయడం అంటే మాటలంత సులభం కాదు.''

''కట్నం ఇయ్యడానికి లెక్కలేదని ఎదిగిన పిల్లను అట్లే ఇంట్లోనే పెట్టుకోరు కదా. అట్టనే యిత్తనం కాయలకు ఇంట్లో లెక్కలేదని రైతు ఊరికే కూర్చోడు కదా. బొందిలో పానం ఉండగా యిత్తనం వేయక మానుతాడన్నా?''

తనొచ్చిన అసలు విషయం ఎట్లా చెప్పాల అని ఆలోచిస్తున్న రమేష్‌కు భాస్కరే అవకాశం కల్పించినట్లయింది. అసలు సంగతి భాస్కర్ ముందు వెల్లడించాలనుకునే సరికి తనకు తెలియకుండానే మనసులో ఏదో మార్పు వచ్చింది. అంత వరకు మాట్లాడుతున్న తీరు, ముఖ కవళికలు మారిపోయాయి. కొంతసేపు మాటపెగల్లేదు.

''చెప్పన్నా'' అన్నాడు.

''ఏంలేదు'' అంటూనే ఓ యాభైవేల రూపాయలు సర్దాల భాస్కర్ అన్నాడు అర్థింపు ధోరణిలో.యాభైవేలు ఇస్తే కొంత అప్పుకు, మరికొంత యిత్తనం వేసేందుకు ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో అడిగాడు.

''యాభైవేలా ... యిత్తనానికా'' అన్నాడు.

అవును అన్నట్లు తలూపాడు రమేష్.

''యిత్తనానికైతే...'' అని చెప్పడానికి తటపటాయిస్తున్న భాస్కర్ వైపు భయ భయంగా చూడసాగాడు రమేష్.

భాస్కర్ నుంచి సమాధానం రావడం ఆలస్యమయ్యే కొద్దీ రమేష్‌లో ఉత్కంఠ అంతకంతకు పెరగసాగింది.

''యిత్తనానికైతే...'' అన్నాడు మళ్ళీ అదే నసుగుడు ధోరణిలో.

''యిత్తనానికైతే...'' అని ఈసారి రమేష్ అన్నాడు.

''యాడబ్బా'' అన్నాడు ఇవ్వలేననే అర్థంలో.

ఆ క్షణంలో జూదం ఆడటానికి అప్పు అడిగినప్పుడు ఎదురయ్యే తిరస్కృత భావాన్ని అనుభవంలోకి తెచ్చుకున్నాడు రమేష్.సేద్యం చేయడమనేది జూదం ఆడటం కంటే హీనమైందేమో అనుకున్నాడు దిగులుగా.

యిత్తనం వేయాలనే దానికంటే కూడా అప్పు విషయమై రెండురోజుల కిందట జరిగిన సంఘటన గుర్తుకొచ్చి ''రొంత ఆలోచించు'' అన్నాడు దయనీయంగా.

ఎంత వద్దనుకున్నా పదేపదే రెండురోజుల కిందటి సంఘటన అతని మనసును కెలుకుతోంది.

తుపాను ప్రభావంతో వాన ఎడతెరిపి లేకుండా కురుచ్చాంది. వాన అట్లా పడుతాండగానే ఒక రోజు సాయంత్రం రమేష్ ఇంటి దగ్గరికి శేఖర్ వచ్చినాడు. ఆమాట ఈమాట మాట్లాడి వచ్చిన విషయాన్ని చల్లగా చెప్పడం ప్రారంభించాడు.

'రమేష్ ఇన్నాళ్ళు నా ఇబ్బందులు ఎన్ని ఉన్నా నోరెత్తి నిన్ను ఒక్క పైసా కూడా అడగలేదు. ఇప్పుడు అదునుకు పదును వానపడింది. ఇప్పుడు కూడా యిత్తనం యేసుకోకపోతే మళ్ళా వానొచ్చాదో రాదో నమ్మకం లేదు. ఎవరి దగ్గరన్న అప్పు అడుగుదామన్న అంతలక్కలా తెచ్చిమి. అప్పుడేదో బ్యాంకోళ్ళు

> **''న్నా దెబ్బతీసినోని, ఒక ముద్ద అన్నం పెట్టినోని మనిషన్న వాడెవుడూ జీవితంలో మరిసిపోడు.అట్లాంటిది నువ్వు చేసిన సాయాన్ని నేను మరిసి పోతానని ఎట్లనుకున్నావ్. మా ఇంటిది రోజుకొక్క సారన్నా మీ గూర్చి మాట్లాడంది ఉండదు''**

వచ్చి నీ ఇంట్లో సామాన్లను బయట యేచ్చాంటే సూళ్ళేక నాదగ్గర ఉంటే నీ అప్పు కడ్తి. ఇంగ ఏం సేచ్చావో నాకు తెలియదు. నాకు ఇయ్యాల్సిన సొమ్ముకు వడ్డీ లేకుండా ఇస్తే సాలు'' అని వివరించాడు.

''నువ్వు బ్యాంకోళ్ళకు నా అప్పు కట్టి మానాన్ని కాపాడినావు. నువ్వు చేసిన మేలును ఈ జన్మలో మరిచిపోలేను. కానీ ఇప్పటికిప్పుడు నేను మాత్రం అంత మొత్తం, అందులోను ఈ కరువు కాలంలో యాన్నుంచి త్యావాలన్నా '' అన్నాడు నిస్పృహయంగా రమేష్.

''బాగా బతికిన కుటుంబం బజారున పడ్తాంటే సూడలేక ఇచ్చి. అయితే నేను ఇయ్యడమే తప్పు అయ్యిందే. యాన్నుంచి తెచ్చేదని నన్ను అడిగితే నేనేం సెప్పాల. నువ్వు యాన్నుంచి తెచ్చావో..దొంగతనం చేసి తెచ్చినా నేను తీసుకుంటా. నేను మాత్రం వానొచ్చాదని కల కన్న్యానా. వానొచ్చింది కాబట్టే లెక్క అడుగుతాండ'' గట్టిగా అడిగాడు.

ఇప్పటికిప్పుడు ఇరవై వేలు తీసుకరావడం సాధ్యం కాదని తెలిసి ''ఏమన్నా అనుకోన్నా నా వల్ల మాత్రం...'' అని ఏదో చెప్పబోతున్నాడు.

రమేష్ మాటలు పూర్తికాక మునుపే ''మా ఇంట్లో లెక్క ఎక్కువై నీకు ఇచ్చినానా. మర్యాదగా అడుగుతాంటే నీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడతాండావ్'' అని గట్టిగా అరిచినాడు.

ఈ లోపు వీధిలో జనం గుమికూడారు.''నువ్విచ్చినావ్ కాదనలేదు. కానీ ఇప్పుడు ఇయ్యడానికి మాదగ్గర మాత్రం యాన్నుంచి వచ్చాది'' అని రమేష్ భార్య వేడుకుంటోంది.

కాని శేఖర్ అవేమీ పట్టించుకోలేదు. కాంతాలంతో గట్టిగా ''అంత చేతకాని నాకొడుకు ఎందుకు తీసుకోవాలో. ఆ రోజే సెప్పాల్సింది ఇచ్చినావంటే తిరిగి ఇయ్యలేనని. అవసరం తీరిందని ఊరికే వుంటే నా బతుకు ఏం కావాల..''

ఈలోపు వీధిలో ఉండే వాళ్ళువీళ్ళు పెద్ద మనుషులై పది రోజుల లోపు నీ చావులు ఎన్నైనా సరే... శేఖర్ అప్పు కట్టమని తీర్మానం చేసినారు. అందుకే లెక్క కోసం అంత ఎంపర్లాట అనుకున్నాడు రమేష్.

''ఏమనుకోనంటే ఒక్కమాట అన్నా. ప్రజా సంక్షేమం కోసమే ఇందిరమ్మ బ్యాంకులను జాతీయం చేసింది. ఈ దేశంలో ప్రజలంటే ఎవరూ..రైతులే కదా. రైతులకు సబ్సిడీ రూపంలో రుణాలిచ్చి ఆదుకోవాల్సిన బ్యాంకులే పట్టించు కోవడంల్యా. మనం ఓట్లేసి గెలిపించిన నాయకులు ఏకంగా వ్యవసాయం అంటేనే వేస్టు అంటాండారు. అట్లాంటిది నీకు సేద్యం చేసుకోవడానికి సహాయం చేయడానికి నేనెంత'' అన్నాడు నిస్సహాయతగా.

రమేష్‌కు మనసంతా శూన్యం ఆవరించింది. కట్టుకున్న ఆశల సౌధం పేకమేడలా కూలిపోయినట్లనిపించింది. తనివితీరా ఏడ్వాలని ఉంది. ఇంకా తనకు తాను ఏదో చేసుకోవాలనిపిస్తోంది. రమేష్ కళ్ళలో నీళ్లు తిరగడాన్ని చూసి భాస్కర్ ఆందోళన చెందాడు.

శిలలా కూర్చున్న రమేష్ భుజాలు పట్టుకుని ''న్నా..న్నా...''అని పిలిచినాడు ఆందోళనతో.

''ఊఁ, ఊఁ..'' అనడం తప్ప మరేం మాట్లాడ లేదు.

దాదాపు అచేతనావస్థలో ఉన్న రమేష్‌ను చూసి చలించి పోయాడు భాస్కర్.''న్నా దెబ్బతీసినోని, ఒక ముద్ద అన్నం పెట్టినోని మనిషన్న వాడెవుడూ జీవితంలో మరిసిపోడు.అట్లాంటిది నువ్వు చేసిన సాయాన్ని నేను మరిసి పోతానని ఎట్లనుకున్నావ్. మా ఇంటిది రోజుకొక్క సారన్నా మీ గూర్చి మాట్లాడంది ఉండదు'' అన్నాడు భాస్కర్.

నీ మాటలు నా సమస్యలను తీర్చవు. అభిమానాన్ని చేతుల్లో చూపే వాళ్ళు కావాలని అనాలనుకుని అన్లేక పోయినాడు.

''యాభైవేలు కాకుంటే లక్ష తీసుకోన్నా...కానీ'' అన్నాడు.

భాస్కర్ మాటలను వింటుంటే రమేష్‌కు ఆశ్చర్యంగా ఉంది . ''కానీ...'' అన్నాడు చెప్పమన్నట్లుగా.

''యిత్తనానికి మాత్రం కాదు. పెట్టుబడికి లెక్క ఇచ్చి నిన్ను ఇంగా కష్టాల్లో పడేయడం నాకిష్టం లేదు. ఇంగా నీలో అశాంతిని పెంచడం నాకిష్టంలేదు. నువ్వు నన్ను ఏమన్నా అనుకో. నా అభిప్రాయంలో తేడాలేదు'' అని ఖరాఖండిగా చెప్పినాడు.

''యిత్తనానికి కాక...'' అని రమేష్ మాట్లాడటం ముగించక ముందే భాస్కర్ అందుకున్నాడు.

''మన హోటల్‌కాడ కిల్లీకొట్టు పెట్టాలని

చాన్నాళ్ళ నుంచి అనుకుంటాండ.కొట్టులో కిల్లీలు, అరటి పండ్లు, సిగరెట్లు, బీడీలు, అగ్గిపెట్టెలు... ఇవి సాలు వ్యాపారానికి. దీంట్లలో ఏదో ఒకటి అలవాటు లేనివారంటూ వుండరు. హోటల్‌కు వచ్చిన ప్రతి ఒక్కరూ ఏదో ఒకటి కొనుక్కోక ఉండరు. దీంట్లను అమ్మితే చాలు సంసారం సాగిపోవడానికి. ఆ వూర్లో వుండి నువ్వు చేసేదేమీ లేదు. ఆడుంటే పచ్చులు తప్ప ఏమీ వుండవు. నువ్వు ఇక్కడకు వచ్చానంటే పెట్టాలనుకున్న అంగడేదో నీతోనే పెట్టిస్తా''తన ఉద్దేశాన్ని వ్యక్తపరిచాడు.

ఇంకో ఆలోచనకు తావులేకుండా ప్రొద్దుటూరుకు రావడానికి అంగీకారం తెల్పుతున్నట్లుగా భాస్కర్‌కు దండం పెట్టాడు కృతజ్ఞతగా. ''నేను ప్రధానంగా అడిగింది కూడా యిత్తనానికి కాదు'' అని చెబుతూ వారం కిందట శేఖర్ ఇంటి దగ్గరికి వచ్చిన అప్పు విషయమై ఏం మాట్లాడింది విడమరిచి చెప్పాడు.

''ఎంత కట్టాలన్నా'' అని అడిగినాడు.

''ఓ ఇరవై వేలు'' అని చెప్పినాడు.

మళ్ళా మళ్ళా ప్రొద్దుటూరుకు రావడం ఎందుకంటూ అప్పు కట్టమని చెప్పి ఇరవై వేలు చేతికిచ్చాడు.

రమేష్ పరమానందం పొందాడు.

''బాకీ కట్టి పెట్టిబేడా సర్దుకునిరా'' అన్నాడు భాస్కర్ .

ఊరికి బయల్దేరుతున్న రమేష్‌తో ''ఇంగేం ఆలోచన చేయాకు. మంచి రోజు చూసుకుని సామాన్లు యేసుకునిరా. ఈలోపు నీకు ఇళ్ళు కూడా తీసింటా. అంగడికి బంకు కూడా సిద్ధంగా ఉంది.పెట్టుబడి అంతా నేనే పెడ్తానని గుర్తు పెట్టుకో. అంగడి జరగదనే భయం వద్దు. అంగడి జరగడానికి వానల్తో పని లేదు.సేద్యం మాదిరి పెట్టుబడి పెడితే తిరిగి రాదనే ఆందోళన అంతకన్నా వద్దు. నేను సెప్పడం కాదు, ముందుముందు నువ్వే సూచ్చావ్.అప్పుడు అర్థమైతాది నీకు యిత్తనానికి ఎందుకు లెక్క ఇయ్యనంటనానో. ఇంతకూ ఎప్పుడొచ్చారో'' అని ఆతృతగా అడిగాడు భాస్కర్.

''నువ్వు ఇంత ధైర్యం చెప్పినాక కూడా నాకు భయమెందుకు. ఊరికి పోయి మంచి రోజు చూసుకుని సామాన్లు సర్దుకుని అందరం వచ్చాం. వచ్చేముందు నీకు ఫోన్ చేసి వచ్చాం'' అని భాస్కర్ దగ్గర లెక్క తీసుకున్న ఆనందంలో చెప్పాడు.

తాము ప్రొద్దుటూరులో చేరే విషయాన్ని తల్లితో చెప్పితే ఎంతో సంతోషిస్తుందని మురిసిపోతూ బస్సులో కూర్చొని ఊహించుకుంటున్నాడు రమేష్. ఆ సంతోషంలోనే ఊరికి చేరుకున్నాడు.

బస్సు దిగి అమ్మతో మాట్లాడాలనే కుతూహలంతో వేగంగా ఇంటికి నడిచాడు. ఇంట్లో ఒక మూలన కుక్కి మంచంలో ఉబ్బసంతో అల్లాడుతున్న తల్లి దగ్గరకు ఆత్రంగా పోయినాడు.

కొడుకు మొహంలో ఏళ్ళ తరబడి కనిపించని కాంతి ఆ క్షణంలో తల్లి పసిగట్టింది. కొడుకు అట్లా కనిపించడంతో ఆమె కూడా చాలా సంతోషపడింది.

''అమ్మా ''అన్నాడు .

ఏం నాయనా అన్నట్లుగా ఉబ్బసంతో పలకరించలేక తల కిందికిపైకి ఊపింది.

''శేఖర్ బాకీని ఈ రోజు కడ్తాండామ్మా..''

ఆ మాట విని చాలా ఆనందపడుతూ ''ఈ కరువులో అంత లెక్క ఎవరిచ్చినారు నాయనా'' అని తెరలు తెరలుగా దగ్గుతూ కొడుకును ప్రశ్నించింది.

''మంచికి లోకం గొడ్డు పోలేదమ్మా'' అన్నాడు సమాధానంగా.

''మంచికి లెక్కకు సంబంధం ఏముంది నాయనా.. లెక్క లెక్కే ..మంచి మంచే'' అంది తత్వం బోధిస్తున్న దాని మల్లే.

''ఇంతకూ అంత లెక్క యాన్నుంచి తెచ్చినావు నాయనా'' అంది మళ్ళీ.

''భాస్కర్ లేడూ..''

''ఏ భాస్కర్ ..'' అంది అర్థం కాక.

''నాలుగేళ్ళ కిందట ప్రొద్దుటూరుకు పోతాండానని మన దగ్గర పదివేలు తీసుక పోయినాడు సూడు...''

''ఆఁ, ఆఁ ''అంది గసపెడుతూ.

''వాడేమ్మా ఈ రోజు మనల్ను ఆదుకున్న దేవుడు.''

''ఊరిడ్సి అంతటోడు అయినాడా నాయన'' ఆశ్చర్యంగా అంది తల్లి.

''వాడు మన మాదిరి అప్పుల పాలు కావడానికి చేసేది సేద్యం కాదు.''

''ఇంగేం సేచ్చన్నాడు'' అయోమయంగా అడిగింది.

''చెప్పడానికి ఒకటా, రెండా ఏమన్నా. ఏది ఆదాయం వచ్చాదంటే అది సేచ్చాడు. అందుకే అంత సంపాదించినాడు. ఇదే కాదు ఇంగా ఎక్కువ లెక్కే ఇచ్చా అన్న్యాడు. నేనే వద్దన్న్యా...'' ఉత్సాహంగా చెప్పుకు పోతున్నాడు.

''ఇంగా ఇచ్చా అన్న్యాడా..యిత్తనానికా'' అంది తల్లి.

''యిత్తనానికి కాదు..''

''మరి...''

''వాడు పొద్దుటూరులో హోటల్ పెట్నాడు. దానికాడ అంగడి పెట్టడం కోసమని''

''అంగడా , ఎవరికీ'' అంది ఆమె.

''ఎవరికో ఐతే నీకెందుకు చెప్తా. మనకు కాబట్టే చెప్తాండ. మంచి రోజు చూసుకుని పొద్దుటూరుకు పోదామనే విషయం చెప్తామని వచ్చి. త్వరలో 'శని' నుంచి బయట పడబోతున్నామనే మంచివార్త నువ్వు వింటే సంతోష పడ్తావనే చెప్తాండ..'' ఆనంద పారవశ్యంలో చెప్పుకపోతున్నాడు.

''నేను కరువు నుంచి బయట పడటం నీకు మంచి వార్త కాదామ్మా. నువ్వు సెప్పే ప్రకారం ఈ కరువులను నమ్ముకొని బతకమంటావా. అప్పులతో, అవమానాలతో, ఆకలితో, రోగాలతో ఈ సేన్లను నమ్ముకుని సచ్చా బతకమంటావామ్మా. నేను అట్లా బతకడం నీకు సంతోషమైన వార్తామ్మా. ఏళ్ల తరబడి అప్పోసప్పో చేసి సేన్లను సాగు సేచ్చాంటే, అయి మనకేం ఇచ్చినాయమ్మా, చెప్పమ్మా చెప్పు.

''కాటికి కాలు సాచిన్దాన్ని. ఈ వయస్సులో ఊరిడ్సాలనేది నాకు మంచి వార్తయైతాదని ఎట్లనుకున్న్యావ్. ఇప్పటికిప్పుడు ఊరిడ్సలనే దుర్బుద్ధి ఎందుకొచ్చింది'' నిలదీస్తున్నట్టుగా కొడుకును ప్రశ్నించింది.

తల్లి నుంచి ఇటువంటి సమాధానం వస్తుందని కలలో కూడా ఊహించని రమేష్ క్షణ కాలం హతాశుడయ్యాడు.

తమాయించుకుని తల్లితో మాట్లాడటం మొదలు పెట్టినాడు.

''నేను కరువు నుంచి బయట పడటం నీకు మంచి వార్త కాదామ్మా. నువ్వు సెప్పే ప్రకారం ఈ కరువులను నమ్ముకొని బతకమంటావా. అప్పులతో, అవమానాలతో, ఆకలితో, రోగాలతో ఈ సేన్లను నమ్ముకుని సచ్చా బతకమంటావామ్మా. నేను అట్లా బతకడం నీకు సంతోషమైన వార్తామ్మా. ఏళ్ల తరబడి అప్పోసప్పో చేసి సేన్లను సాగు సేచ్చాంటే, అయి మనకేం ఇచ్చినాయమ్మా, చెప్పమ్మా చెప్పు. నిన్నటికి నిన్న శేఖర్ వచ్చి అప్పు కట్టలేదని ఎన్నెన్ని మాటలు అన్న్యాడో నీ కళ్ళ ముందే జరిగె కదా. బ్యాంకోళ్ళు ఇంట్లో సామాన్లు బయటేసింది గుర్తు లేదామ్మా. మనిషికి పానం కంటే మానమే ఎక్కువమ్మా. మరి అట్లాంటిది సేద్యం సేచ్చా అవమానమే మాసూలుగా తీసుకుంటూ ఎన్నాళ్ళని బతకమంటావమ్మా. సేద్యం సేచ్చా పలానా సుఖం పొందినామని, గుర్తుంటే ఒక్కటున్నా చెప్మా' అంటూ రోదిస్తూ తల్లిని ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేసాడు.తల్లి ఏం మాట్లాడకుండా శూన్యంలోకి చూస్తుండి పోయింది. ఆమె మౌనం భయాన్ని కల్గించింది

* * *

రెండు రోజుల తర్వాత రమేష్ ఇంటి ముందు లారీ ఆగింది.సామాన్లను లారీకి ఎక్కించడానికి కొంతమంది బంధుమిత్రాదులు కూడా వచ్చినారు.అప్పటికే రమేష్ ప్రొద్దుటూరు చేరుతున్నాడనే విషయం ఊర్లో గుప్పుమంది. చిన్నాపెద్దా రమేష్ ఇంటి ముందు మూగారు. రమేష్ ఊరిడిస్తున్నాంటే ఎవరూ కూడా చింతించలేదు.పైపెచ్చు బాగుపడబోతున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు పల్లెల్లో ఎవరైనా ఊరిడిస్తుంటే శవం లేస్తున్నంతగా ఏడ్చేవారు. ఇంట్లో మూలన ముడుచుకొని కూర్చొన్న తల్లిని ఉద్దేశించి ఎవరో '' ఏమత్తా కొడుకు పోతాంటే నువ్వు ఈడ ఉండి ఏ సేచ్చామని.ముసలి మబ్బున మంచానో,కుంచానో పడ్తె ఏగేవారెవరు. రోజూ టైయానికి బువ్వ పెట్టాలన్న్యా నిన్ను సూపెట్టుకుని ఎవరుంటారు.అందులోను కరువైపాయ'' .బువ్వ తినడం కోసమే అయితే ఇంతకాలం బతకాల్నా.నాకు ఏంలేక పోయినా సరే, సచ్చేంత వరకు ఈన్నే( ఊర్లో) ఉంటా. బువ్వ, కూర... సర్వస్వం సేన్లే అని ఆమెకు చెప్పాలని ఉంది.కాని నోరు పెగల్లేదు. కానీ ఈ తరం వారికి సేన్లపైన,సేద్యంపైన కసి పెరగడం ఆమె తట్టుకోలేకపోతోంది. భవిష్యత్ రైతాంగంపై, పల్లెలపై ఆమెకు ఎందుకో, ఎక్కడో , ఏమూలనో భయం గూడుకట్టుకొంది.

★